# సహారాధ్య

డి. కామేశ్వరి

"సాయంత్రం ఆఫీసు వదిలాక 'తాజ్‌కి' ఒకసారి వస్తావా. నీ కోసం వెయిట్ చేస్తుంటాను" కౌంటర్గ రూమ్ నెంబరు అడుగు అంది దీప కిరణ్‌తో ఫోన్‌లో. కిరణ్ క స్త ఆశ్చర్యపోయాడు. దీప....దీప....యీమధ్య తనని తప్పించు తిరుగుతూ—తనెన్ని సార్లు ఆహ్వానించినా ఏదో వంకతోరాని దీప ఆమెంతట ఆమే ఆహ్వా నిస్తూంది. దీప మళ్ళీ మామూలు మూడ్‌లో వచ్చిందన్న మాట. కిరణ్ సంతోషంగా 'ష్యూర్' అన్నాడు న . దీప ఇంకేమీ అన కుండా ఫోను పెట్టేసింది.

సాయంత్ర ఆరుగంటలకి 'తాజ్'లో రూమునెంబర్ పదిలో ఉరుములేని పిడుగులా—దీప హ్యాండ్‌బ్యాగ్ లోంచి ఒక శుభలేఖ తీసి అందించింది. కిరణ్ ఆశ్చర్యంగా 'ఏమిటిది?' అన్నాడు. 'చదువు'అంది దీప తలదించుకుని. చదివి ప్ర న్నడిపోయాడు కిరణ్. వెర్రివాడిలా దీపవంక చూశాడు. 'ఏమిటిది దీపా?' అతనిగొంతు వణికింది.

దీపమొహం ఎర్రబడింది. అతనివం చూడలేనట్టు చూపు మరల్చుకుని "చూశావుగా—ఈ ఇరవై రెం ని నా పెళ్ళి" అంది. అప్రయత్నంగా కిరణ్ చేతి రిస్ట్‌వాచీవంక శాడు. 7వ తారీఖు చూపిస్తుంది. అంటే యింకో పదిహేను రో లలో దీపకు పెళ్ళి. దీపకి మరెవరితోనో పెళ్ళి. ఏమిటీ అన్యాయం తన దీపని తననించి ఎవరు విడదీస్తున్నారు? ఎవరింత ఘోరం త పెట్టారు? దీప ఎలా ఒప్పుకుంది అసలు—అరక్షణంలో అతని మె డులో లక్షప్రశ్నలు సుళ్ళుతిరిగాయి. 'దీపా' అన్నాడు వెర్రివాడిల ఇంకేమనలో తెలి యక—'నన్ను క్షమించ గలిగితే క్షమించు కిర ' అంది దీప నల్ల బడిన మొహంతో. అప్పటికి కా స్త తేరుకొని కిరణ్ ఒక్క వుదు టున దీపని దగ్గరకు లాక్కొని గుండెలకు హ త్తుకొని 'దీపా అలా అనకు దీపా—హాస్యానికికూడా అలా అని నన బాధించకు. నీవు లేని జీవితం నాకు లేదని నీకు తెలియదా—ఇల టి క్రూయల్‌జోక్స్ కట్‌చేయకు. నేను భరించలేను—' ఉద్రేకం ఆమెను పదేపదే హత్తుకుంటూ అన్నాడు. అతని కళ్లల్లోవేదన చ డలేనట్టు దీప తల దించుకుంది.

'ఇది జోక్‌కాదు కిరణ్—నిజం—చే నిజం—' యెంత నిగ్రహించుకున్నా దీపగొంతు రుద్ధమయింది. ప్పటికింక అది నిజ మని నమ్మక తప్పలేదు అతనికి.

"ఎందుకు దీపా, ఎందుకిలా చేశావు. జరిగింది చెప్పు. మీవాళ్ళు ఒప్పుకోలేదా—బలవంత పెట్టారా. న ం తక్కువయింది దీపా. ఈ పెండ్లికొడుకు ఇంకా గొప్పవాడా. వ ళ్ళు బలవంత పెడితే మాత్రం నీవెలా ఒప్పుకున్నావు. నీకు మైనారిటీ రింది. ఉద్యోగస్థు రాలివి ఆమాత్రం ఎదిరించలేక పోయావా? న సం ఆ మాత్రం సాహసించలేక పోయావా? నా ప్రేమ ఆమాత్రం లానివ్వలేదానీకు. మాట్లాడు దీపా. నీమౌనం నన్ను పిచ్చివాడిని చేస్తూంది. అసలు సంగతి చెప్పుదీపా" ఆమె గుండెలకి మొహం రుద్దుతూ విలవిల్లాడి పోతూ అడిగాడు. దీప అతని తల గుండెలకి హత్తుకుని, జుత్తు నిమురుతూ కళ్ళనిండా నీరు నింపుకుంది తప్ప జవాబివ్వలేదు. పిచ్చి వాడిలా ఉద్రేకంగా కిరణ్ దీపరెండు బుజాలు పట్టుకుని కుదిపేస్తూ 'చెప్పుదీపా చెప్పు—నాతో ఎందుకిలా ఆటలాడుకున్నావు—ఎందు కింత మోసంచేశావు. కారణం చెప్పు. వివితీరాలి నేను' అరిచాడు అసహనంగా.

"చెప్పను—చెప్పలేను. అశక్తురాలిని నేను కిరణ్—నన్ను క్షమించి ఇదంతా ఓకల అనుకొని నన్ను మరచిపో—అంతే నేను చెప్పగలిగింది" నిస్సహాయంగా అంది దీప.

"హు—మరచిపో—ఎంత తేలిగ్గా చెప్పేశావు. ఆరునెలలు మురిపించి మరిపించి ప్రేమ చవిచూపించి తీరా మృష్టాన్న భోజనం తినే వేళకి వి స్తరి లాగేసినట్టు ఎందుకిలా చేశావు. ఎందు కింతలా మారిపోయావు. ఒకపూట భోజనం మానితేనే సహించలేక పోయే దానివి. యీనాడింత కఠినురాలివి ఎలా అయ్యావు. దీపా నేనువచ్చి మీవాళ్ళతో మాట్లాడి ఒప్పిస్తాను. బతిమలాడుతాను—నచ్చచెపుతాను లేదంటే పద ఇద్దరం ఈక్షణం వెళ్ళిపోయి ఏ గుడిలోనో పెళ్ళిచేసు కుందాం—అప్పుడింక ఎవరూ ఏమీ చెయ్యలేరు—పద దీపా నన్ను కాదనకు—నన్ను దగాచెయ్యకు' ఆరాటంగా, ఆశగా బతిమలాడాడు. దీప తలఅడ్డంగా ఆడించింది. "లేదు కిరణ్—నన్నెవరూ బలవంత పెట్టలేదు. మన మంచికోసమే ఈ నిర్ణయం తీసుకున్నాను. పొర పాటయిందని గుర్తించి మేల్కొన్నాను. ఇందులో ఎవరి బలవంతం లేదు—"


ఒక్కక్షణం నమ్మలేనట్టు చూశాడు. మరుక్షణంలో ఆగ్రహా వేశాలు పట్టలేక దీప చెంపలు అదిరిపోయేటట్టు ఎడాపెడా వాయిం చాడు. "రాక్షసీ, యిన్నాళ్ళు నన్ను వెర్రివెధవనుచేసి ఆడించి, నీ చుట్టు తిప్పుకుని ప్రేమనటించి పిచ్చివాడినిచేసి వినోదించావా— ఇదంతా నా మంచికోసం కాదు నీమంచి కోసం—వాడెవడో నాకన్న కాస్తడబ్బున్న వాడు కనపడగానే వాడ్ని పెళ్లాడడానికి నిశ్చయించి యింత కూల్‌గా నన్ను మరచిపో అంటున్నావా— ఛీ—నీవు మనిషివి గావు. నీకు హృదయంలేదు. నీవు వుత్తపాషాణానివి—పో నాఎదుట నుంచి పో—నీ మొహం చూపించకు నాకు—'మితిమీరిన తిరస్కా రంతో దీపని ఒక్కతోపు తోశాడు—దీపతల మంచానికి కొట్టుకుంది. నుదుట యింత బొడిపి కట్టింది. తడుముకుంటూ లేచి 'బాధపడకు కిరణ్—ఇలాంటి కృతఘ్నురాలిని తొందరలోనే మరచిపోతావు...."

"తొందరలోకాదు. ఈక్షణంనుంచే నీలాంటి నీచురాలిని మరచిపోడానికి ప్రయత్నిస్తాను....దయచేసి నన్నువదలి వెళ్ళు"— కర్కశంగా అన్నాడు.



అతని చేయి నిమురుతూ—విసురుగా ఆ చెయ్యి విసిరి కొట్టాడు కిరణ్. 'ఛీ, నన్ను ముట్టకోకు. పరాయి ఆడ వాళ్ళని తాకే అలవాటు నాకులేదు' కోపంగా అన్నాడు.

"అప్పుడే పరాయి దాన్నయిపోయానా?" దీప బాధగా నవ్వుతూ అంది. "ఏ క్షణం నా ప్రేమని తోసి పుచ్చావో. ఏ క్షణం నా ఆశలని కలలని సమూలంగా నాశనంచేసి మరొకరితో బతుకు ముడివేసుకోవాలను కున్నావో ఆక్షణమే పరాయిదాన వయ్యావు. వెళ్లు దీపా వెళ్లు. ఇంకా నన్నిలా యెందుకు చిత్రవధ చేస్తావు—ఇంకేం మిగిలింది మన మధ్య" అతని గొంతు వణికింది. దీప నిస్సహాయంగా చూపి ఒక నిట్టూర్పువదలి బ్యాగు చేతిలోకి తీసుకుంది. తటపటాయిస్తూనే కిరణ్ దగ్గరికి వచ్చి చటుక్కున వంగి నుదురు ముద్దు పెట్టుకొని—'గుడ్‌బై మై డార్లింగ్—గుడ్‌బై ....ఫర్‌గట్‌మీ ఎండ్ ఫర్‌గివ్ మీ' అంది రుద్ధమైన గొంతుతో-కిరణ్ నిగ్రహం పటాపంచలయింది. అంతవరకు బిగపెట్టుకున్న దుఃఖం ఆవేదన పెల్లుబికింది—ఒక్క ఉదుటున దీపను గుండెల మీదకు లాక్కొని 'దీపా యిదంతా అబద్ధమని చెప్పవూ—నన్ను తమాషా చేస్తున్నానని చెప్పవూ'—అన్నాడు ఆమెను దీనంగా అభ్యర్థిస్తూ. దీప వివశురాలై అతని గుండెలకి తల ఆన్చి వుండిపోయింది కాసేపు. తర్వాత అతి ప్రయత్నంమీద నిగ్రహించుకుని అతని కౌగిలినించి విశ్వప్రయత్నం మీద విడిపించుకొని 'ఇది నిజం కిరణ్—నీవు నమ్మాలి—యింక నేను వెడతాను—గుడ్ బై' ఎవరో తరుముకొస్తున్నట్లు తలుపువైపు పరి



"అదే నాకు కావాలి కిరణ్.. నా పెళ్ళికి వస్తావుగదూ...."

"అ-వస్తాను— ఏం రాలేనన ...న్నావా—నిన్ను నీ భర్తను చూసి కుళ్ళిపోయి ...ఏడుస్తానను కున్నావా—లేకపోతే నీకోసం కృ... కృశించి పోతాననుకున్నావా—ఈ క్షణంనుం... నీ వెవరో నేనెవరో" ఇంకేం చెయ్యలేని అస...యతనించి కపి. ఉక్రోషం ముంచుకురాగా ఆమెని ...గాయపరచి సంతృప్తిపడుతూ కసిగా అన్నాడు. ...ఆ మాటలకి హర్ట్ అయింది దీప. అయినా పైకి నవ్వు నటి...చి—'నన్ను మరచిపోయి నీవు సుఖంగా వుండటమే నాకు కావాలి కిరణ్—' అంది

గత్తింది. ఏమూలో మినుకుమినుకు మంటున్న అతని ఆశకాస్త ఆరిపోయింది. హతాశుడై కసిగా చూశాడు. 'వెళ్ళు—గుడ్‌బై ఫరెవర్....ఆ ఒక్క సహాయంచేయ్ వెళ్ళేటప్పుడు. కింద బాయ్‌ని

ఐస్ విస్కీ తెమ్మనిచెప్పు' అన్నాడు. దీ విషాదంగాచూపి వెళ్ళబోయేదల్లా దగ్గరకువచ్చి — "కిరణ్ ఈ అ ల్ల ప్రేమకు గుర్తుగా నేనొకటి అడుగుతాను ఇస్తావా...."

'ప్రేమ'—ఆహాహా—ప్రేమ. మ మధ్య జరిగింది ప్రేమ అయితే ఈనాడు నీవిలా చేసివుండేదానివిక ం—నటన. నటించావు నాతో ఆడుకున్నావు నన్ను బొమ్మనిచేసి,అ వసరం తీరాక విసిరిపారేసి ముక్కలు చేశావు. బహుమతి ఒకటి కావాలా....ఏం తాగనని శపథం చేయాలా—ఏం త్యాగం చెయ్య నీకోసం. ఎందుకు. నేను తాగితే నీకేం, ఛస్తే నీకేం....పీకలు క తాగుతా. హు—పెద్ద అభిమానం నటిస్తున్నావు....వెళ్లు—వెళ్లు నీకోసం ఏడ్చి—తాగి దేవదాసుని అవనులే. యు ఆర్‌నాట్ వ ర్ ఇట్—నాఅవసరం లేదనుకున్న వాళ్ళకోసం దేబిరించే స్థాయికి గజారలేదు యింకా.... ఈ డ్రింక్ నీవిచ్చిన యీషాక్‌కి తట్టుకో నికేగాని నీకోసం ఏడ్చి మరచిపోవడానికి కాదు. నౌ....యూ బెట గెటవుట్' ఒక్కొక్క మాట గురిచూసి గుండెలకి కొట్టాడు కసిగ —దీప అదోలా జాలిగా నవ్వింది. మాట్లాడకుండా తలుపు తీసుకుని వెళ్ళిపోయింది. దీప వెళ్లగానే—అన్ని ఆశలు అణిగిపోయినట్లు తీరని వ్యధతో పక్క మీద వాలిపోయాడు. ఇదంతా నిజమేనన్న పక్కనేవున్న శుభలేఖ కన్పించింది.

దీప యీ నిర్ణయం ఎందుకు తీసు ందో. ఏ పరిస్థితులకు బానిస అయిందో లేక నిజంగా తననో పూ సేసి ప్రేమనటించి అడుకుందో....ప్రేమ....అంతబాగా నటించగల ఎవరన్నా....ఏమో— ఆడవాళ్లు యెంతకైనా తగుదురు....అశాం ఆలోచనలను దూరం చేసుకోడానికి విస్కీని ఆశ్రయిస్తే ఆలోచ దూరం కావడానికి బదులు మరింతగా చుట్టుముట్టాయి. ఎం వద్దనుకున్నా దీప.... దీప ఆలోచనలు ముసరసాగాయి. ని ....మొన్నలా వుంది దీపతో పరిచయం—దీపతో గడిపిన ఆర్నె ....యెలా మరచిపోను దీపా నిన్ను .... అతని కళ్ళముందు దీప ంది .... నవ్వుతున్న కళ్ళతో ....

* * *

ఆ నవ్వుకళ్ళే అతన్ని ఆర్నెల్లక్రిత మొదటి చూపులోనే కట్టేశాయ్. హైదరాబాద్ స్టేట్‌బ్యాంక్‌లో ( ్వన్ ఆఫీసరుగా తన సీటులో కూర్చోగానే ఎదుటి సీటువంక ( ప్రయత్నంగా చూసిన కిరణ్ చూపులు అలాగే నిలబడిపోయాయి— సన్నగా తెల్లగా జాజి మొగ్గలా నాజూగ్గా — వైలెట్ కలర్‌చీ — అదేజాకెట్టు — బొట్టు—బాబ్‌చేసిన జుత్తుని రబ్బర్ బాం తో కట్టుకొని అతి సింపిల్‌గా అందంగా కనిపించిన దీపను గానే.... యిన్నాళ్ళకు తను వెతుకుతున్న ఊహాసుందరి కళ్ళెద సాక్షాత్కరించినట్లయింది-అతనికి మతిపోయింది....కోల్లీగ్ ఒ ను యిద్దరికి పరిచయం చేశాడు. 'మిస్ దీప-ప్రొబేషనరీ ఆఫీసర్-' అంటూ పరిచయం చేయగానే.... 'హలో....గ్లాడ్ టు మీట్ య .' అంది సుతారంగా నవ్వి-ఆ....నవ్వు-ఆ నవ్వేకళ్లు....కిరణ్ గు డె చిత్రంగా స్పదించింది. ఆ నవ్వూ చూడగానే-అలాంటి కళ్ళ చే అతనికి చాలా యిష్టం-పెదాల మీద కనీ కనపడని నవ్వు-క ల్లో ప్రతిఫలిస్తుంది కొందరికి-ఆ నవ్వు ఒక్కటే చాలు....ఆమె దం అంతా ఒకఎత్తు- ఆ నవ్వు ఒక ఎత్తు అన్పించింది. ఇన్నా కి....తన అన్వేషణ ఫలించినట్టు అతని మనసంతా ఏదో తెలియని ఉద్వేగంతో నిండిపోయింది-దీప కలవారి అమ్మాయని-సరదాకి బ్యాంకి ఆఫీసర్ల పరిక్షకి కూర్చుంటే సెలక్టయిందని సరదాకి ఉద్యోగం చేస్తుందని ఆమె తనకిందఅసిస్టెంటనీ వివరాలు అతనికి మరింత ప్రోత్సాహాన్నిచ్చాయి- అదేమొదలు దీపారాధనకి! ఆఫీసులో పనిచేస్తున్నంత సేపూ దీపవైపే దృష్టి! బజార్లో నడుస్తూంటే ఏ విండో షాపులో చీర చూసినా దీప కట్టుకుంటే-అన్పిస్తుంది- ఏ పుస్తకం చదువుతున్న దీపే-ఏ సినిమా చూసినా ఆ హీరో హీరోయిన్‌లు తామే- రోడ్డుమీద ఏ జంటని చూసినా తామే అయ్యేవారు- ఆమె ఊహలతో నిద్రపోలేక పోయేవాడు-ఆమె కలలతో మేల్కొనేవాడు-నెలరోజులకే పిచ్చివాడయి పోయాడు.

ఆ నెలలో కేవలం హల్లోలు - గుడ్‌మార్నింగ్‌లు, గుడ్ యీవెనింగ్‌లు పలకరింపులు మాత్రం జరిగాయి- ఆ పలకరింపులు, కాఫీలకి పిలవడం హల్లోలు-తను ఒక్కడే కాదు మిగతా అందరూ చేస్తున్నారని అందమైన అమ్మాయిని పలకరించడానికి అందరూ తాపత్రయ పడ్తున్నారన్నది ఆమెని అందరూ ఆరాధిస్తున్నారని. అందరితో ఆమె స్నేహంగా వుందని గుర్తించడానికి అట్టేరోజులు పట్టలేదు-ఆమె తన అసిస్టెంట్ గనక అందరికంటె ఎక్కువగా తనతో ఆఫీసు విషయాలు మాట్లాడుతుంది. అంతకంటె ఆమెకి తన పట్ల ఏ ప్రత్యేకాభిప్రాయం లేదన్నది గుర్తించాక-అందరిలా కాక తన ప్రత్యేకత నిరూపించుకోవాలి-దీపని తనవైపు తిప్పుకోవాలి-ఆమెని ఆకర్షించాలి-ఆమె తనది కావాలి అన్న ఆలోచన తప్ప మరో ఆలోచనలేదు అతనికి- ఆమె తనపట్ల ఆకర్షితురాలవక పోవడానికి తనకేం లోటు! తన ఆరడుగుల పర్సనాలిటీ-గోధుమరంగు, నొక్కులజుట్టు- ఫాషన్‌గా పెంచిన సైడ్‌బరన్స్-సన్నని మీసకట్టు-స్మార్ట్‌గా డ్రస్సయి అద్దంలో చూసుకుని సంతృప్తి పడేవాడు-ఆఫీసరు ఉద్యోగం, స్టేటసు, మంచి ఫేమిలీ-తనకేవిధమైన లోటుంది-దీప అందం-తన పర్సనాలిటీ-రెండూ కలిస్తే దీప-కిరణ్-ఓహో ఎంత చక్కని జోడి అవుతుంది-ఆడపిల్ల ఆమె ఏం చొరవ చేస్తుంది-తను చెయ్యాలి- ముందంజ వెయ్యాలి.

ముందంజవేసాడు- ఆఫీసులో పనిలేనప్పుడల్లా సీటులో కూర్చుని దీప వంక కొంటెగా, చిలిపిగా చూడడం ఆరంభించాడు- యధాలాపంగా తలెత్తిన దీప అతని చూపులు చూసి తెల్లబోయి, తడబడి కళ్ళు వాల్చుకుంది-మరో నిమిషం పోయాక మరోసారి చూసి మొహం ఎర్రపరుచుకుంది సిగ్గుతో-ఐదు నిమిషాలకి మరోసారి దొంగతనంగా కళ్ళెత్తి చూసింది-దొరికి పోయావన్నట్లు కిరణ్ చిలిపిగా నవ్వాడు.

దీప యీసారి తలెత్తి సూటిగా తీక్షణంగా అతనివంక చూసింది-కిరణ్ బెదరనట్టు విలాసంగా చేతిలో పెన్సిల్‌తో పెదాలు రాసుకుంటూ కొంటెగా నవ్వాడు. దీప ఉడికిపోయింది. చటుక్కున లేచి టాయ్‌లెట్ వైపు వెళ్ళిపోయింది-కిరణ్ నవ్వుకున్నాడు-అంతటితో వదలకుండా సాయంత్రం ఆమె ఎక్కేబస్సు ఎక్కి ఆమె పక్కన నించున్నాడు. దీప విసురుగా తల తిప్పుకుంది-దీప ఎప్పుడు చూసినా కిరణ్ కొంటెగా నవ్వి-చిలిపిగా చూసేవాడు-దీప కోపంగా తీక్షణంగా మొహం చిట్లించేది-ఆఫీసు విషయాలు మాట్లాడేటప్పుడు ముభావంగా వుండేది- ఓరోజు కిరణ్ తనతోపాటు బస్సెక్కగానే

చటుక్కున దిగిపోయి ఆటో ఎక్కి వెళ్ళిపోయింది. ఈ కార్యక్రమం వారం రోజులు జరిగాక-సోమవారం ఉదయం కిరణ్ ఆఫీసుకి వెళ్ళిన ఓ గంటకి మేనేజరు నించి పిలుపు వచ్చింది- కిరణ్ వెళ్ళాడు- అతని దగ్గిర దీప వుంది- కిరణ్ విషయం గ్రహించి బెదరకుండా యిద్దర్నీ విష్ చేశాడు- దీప మొహం చిరాకుపరుచుకుంది.

'మిస్టర్ కిరణ్- మిస్ దీప మీ మీద ఏదో కంప్లెయింట్ చేస్తున్నారే-?' అన్నాడు మేనేజర్.

'ఏమిటి సార్' అమాయకంగా అడిగాడు కిరణ్-

"ఆమె వంక అస్తమాను చూస్తూ నవ్వుతున్నారట-ఇది ఆఫీసని, మీరు ఒక బాధ్యతాయుతమైన ఆఫీసరని మరిచి తోటి ఉద్యోగినితో అసభ్యంగా ప్రవర్తించడంలో మీ ఉద్దేశం ఏమిటి?" సీరియస్‌గా అడిగాడు.

"సార్ - అనవసరంగా ఆమె అపోహతో కంప్లెయింట్ చేసారని మాత్రం చెప్పగలను-" అన్నాడు కిరణ్ చాలా ప్రశాంతంగా-

"అపోహ....ఒకసారి అపోహ రెండుసార్లు పొరపాటు-కాని వారం నించి ప్రతిసారి గమనించి మీకు రిపోర్ట్ చేస్తున్నా" అంది దీప కోపంగా- ఏమంటావు అన్నట్టు చూశాడు మేనేజర్.

"సార్....నేను అటువైపు చూడడం-నవ్వడం నిజమే కాని-ఆమెని చూసి మాత్రం కాదు...." ఇద్దరూ ఆశ్చర్యంగా చూశారు- 'సార్ మీకభ్యంతరం లేకపోతే ఈ కాగితం చదవండి....' ఓ కాగితం అందించాడు- దాన్నిండా ప్రేమ కవిత్వం రాసి వుంది- మేనేజర్ ప్రశ్నార్థకంగా చూశాడు. 'సార్-నా తీరిక సమయంలో కవితలు రాసుకోవడం నా హాబీ-అలా ఊహా ప్రేయసిని చిత్రీకరించుకుని కవితలు రాసుకుంటుంటాను. నాలో నేను కలల్లో తేలిపోతూ నవ్వుకుని వుంటాను, ఎదుటి సీటు గాబట్టి ఆమెని చూసి నవ్వాననుకుని పొరపడ్డారు....' అమాయకంగా అన్నాడు కిరణ్.

మేనేజర్ ఏం చెయ్యాలో తోచనట్టు నిస్సహాయంగా చేతిలో కాగితాలు దీపకి అందిస్తూ, 'అయితే ఆఫీసులో కలలు కనడం-కవిత అల్లడం అన్నమాట మీరు చేస్తున్నది-' గంభీరంగా అన్నారు-

'కాదుసార్- పని లేనప్పుడు- లీజర్‌లో- పని పూర్తయ్యాక రాసుకుంటాను- నాపనిలో ఏదన్న లోపం వుంటే చూపచ్చు-'

దీప కాగితాలు చదివి కిందపెదవి కొరుక్కుంది-ఆ ఊహా సుందరి ఎవరో అర్థం అయి మొహం ఎర్రబడింది-సూటిగా కిరణ్ వంక ఓసారి చూసి ఓడిపోను సుమా అన్నట్టు తల ఎగరేసి-'సరే సార్- పోనీ నన్ను చూడలేదు-నవ్వలేదు- కాని వారం రోజులుగా బస్సులో ఎందుకు వెంబడిస్తున్నట్టు—?'

"సార్-ఆ బస్సు ఆమె స్వంతం అని నాకు తెలీదు. యిన్నాళ్ళు చిక్కడపల్లిలో ఓ రూములో వుండేవాడిని. యిప్పుడు శ్రీనగర్ కాలనీకి మారాను- బస్సు రూటు మారింది కనక ఆ బస్సు ఎక్కాను అది తప్పని తెలీదు నాకు-' చాలా అమాయకంగా అన్నాడు- దీప పూర్తిగా ఓడిపోయింది- నల్లబడిన మొహంతో చురుకుగా కిరణ్ వంక చూసింది- మేనేజర్ పెదాలమీద కనీకనిపించకుండా చిరునవ్వు మెదిలింది. వాతావరణం తేలికపరుస్తూ 'మిస్ దీపా మీరింక వెళ్ళండి-చూడండి ఇక్కడందరం కలిసి కట్టుగా ఒక కుటుంబంలా పనిచేసుకోవాలి మనలో మనం మిస్ అండర్‌స్టాండ్ కాకుండా వుండాలని నా కోరిక....మిస్టర్ కిరణ్—మీరు ఆడపిల్లలున్న ఆఫీసులో కలలు కనడం, కవిత కల్లడం మానేయడం మంచిదని నా సలహా- వొ యూ బోత్ కెన్ గో-' అన్నాడు గంభీరంగా.

దీప తలదించుకుని గబగబా వెళ్ళిపోయింది- దీప వెళ్ళాక మేనేజర్ కొంటెగా కన్నుగీటాడు కిరణ్‌కి....

'ఐ హోప్ యూ ఆర్ ఆన్ మేరేజ్- ట్రై యువర్ లక్-గో ఎహెడ్ మై బాయ్....' అన్నాడు నవ్వి- 'థాంక్స్ సార్-థాంక్స్-' అన్నాడు కిరణ్ ఆనందంగా.

తన సీటులో కూర్చునే ముందు దీప దగ్గరకి వెళ్ళి 'మిస్ దీపా- యీ మాత్రం దానికి మేనేజర్‌తో కంప్లెయింట్ చెయ్యాలా-నన్నడిగితే నీ సందేహం తీర్చేవాడినికానా' అన్నాడు కొంటెగా నవ్వి- దీప చురచుర చూసింది-

మర్నాటి నించి కిరణ్ దీపని పట్టించుకోనట్టు నిర్లక్ష్యంగా ప్రవర్తించ సాగాడు- అతనలా ముభావంగా నిర్లక్ష్యంగా ప్రవర్తించగానే దీపకి తెలియకుండానే ఆమె మనసు చిన్నబోయింది. అతని వంక తనకి తెలియకుండానే చూడసాగింది- రెండు మూడుసార్లు కిరణ్‌కి దొరికిపోయింది అలా చూస్తూ- కిరణ్ అదోలా నవ్వాడు. ఆ నవ్వు చూసి సిగ్గుపడిపోయింది దీప- ఆమెకి తెలియకుండానే అతనిపట్ల ఆకర్షితురాలైంది. అతను ఆఫీసుకి రావడం ఆలశ్యం అయితే ఆమె కళ్ళు ఆరాటంగా వెతికేవి- అతను తనవంక చూడకపోతే మనసు నొచ్చుకునేది-బస్‌స్టాప్‌లో అతను అమ్మాయిల వంక కొంటెగా చూస్తుంటే ఆమెకి తెలియకుండానే అసూయతో మనసు భగ్గుమనేది- ఆమెలో వచ్చిన యీ మార్పులన్నీ కిరణ్ కనిపెడుతూనే వున్నాడు- దీపని కవ్వించడానికి యింకా స్మార్ట్‌గా డ్రస్సయి-యింకా ఆమెతో ముభావంగా వుంటూ- అమ్మాయిల వంక చూస్తూ-ఏడిపించేవాడు- పదిహేను రోజులలో దీప మనసు పారేసుకుంది-ఆమె మెత్తపడిందని కిరణ్ గ్రహించాడు.

ఆరోజు అనుకోకుండా యిద్దరూ సినిమాలో కలిశారు-న్యూస్‌రీల్ అవుతూండగా చీకట్లో తడుముకుంటూ కిరణ్ తనసీటుకి వచ్చాడు- పక్కన దీప! కిరణ్ కళ్ళు కొంటెగా మెరిశాయి-దీప అతన్ని చూడగానే పౌరుషంగా ఆ సీటులోంచి లేచిపోబోయింది-చటుక్కున కిరణ్ ఆమె చెయ్యిపట్టి లేవకుండా చేశాడు. దీప అతని చొరవకి విస్తుపోయింది ఒక్కక్షణం. తరువాత విసురుగా చెయ్యి లాక్కోబోయింది-!

"దీపా!" అన్నాడు మెత్తగా కిరణ్-ఆ పిలుపుకి మంత్రం వేసిన దానిలా మూగపోయింది, "దీపా-యింకా నామీద కోపం పోలేదా?" లాలనగా అన్నాడు చెవి దగ్గిర.

"ఏం కోపం-" బింకంగా ఏం తెలీనట్టు అంది దీప-

"అదే- నీ వంక చూశానని-నవ్వానని...."

"నా వైపు కాదుగా చూసింది-మీ ఊహా సుందరి వంక గదా చూశారు...."

"ఆ....ఊహాసుందరి ఎవరని అడగవా?"

"నాకేం అవసరం-" విసురుగా అంది దీప.

"వినే అవసరం నీకు లేకపోయినా చెప్పే అవసరం నాకుంది-వింటావా-"

"ఊహూ-వినను-" పెంకెగా ంది దీప-

"బలవంతంగా చెవిలో ప్తాను-" కిరణ్ కొంటెగా అన్నాడు-

"ఏమిటీ గొడవ-సినిమా ఁ ఁడడానికి వచ్చారా, బాతాఖానికి వచ్చారా-"

"నిన్ను చూశాక సినిమా ంకెందుకు-" చీకట్లో అతని కళ్ళలో మెరిసిన కొంటెతనం చూః క దీప ఏదో అయింది.

'దీపా—' అన్నాడు మరోః ఁరి నెమ్మదిగా-యీసారి కిరణ్ గొంతు వణికింది-'ఈ రెండు నెలః ంచి నన్నెందుకిలా పిచ్చివాడ్ని చేశావు దీపా.ఈ ఆరాధన, ఈ తపః ఈ ఆరాటం గుర్తించలేవా— గుర్తించీ నన్నాడిస్తున్నావుగాదూ— అన్నాడు మందస్వరాన-అతని చేతిలో దీప చెయ్యి వణికింది-అతః చెయ్యి మరింతగా బిగిసింది— 'చెప్పు దీపా చెప్పు-నేను నీకేమి ఁనా-నా మనసు గుర్తించలేదా యింకా—' అతని చేతిలో ఆమె చెయ్యి నలిగిపోతూంది-అతని వేడి ఊపిరి ఆమె చెవిదగ్గిర గిలిగిఁ ఁలు పెట్టింది-దీప వివశురాలై చటుక్కున ఆ చీకట్లో అతని బుజ మీద తల ఆన్చి-'కిరణ్' అని మాత్రం అనగల్గింది-కిరణ్ ఆమె త ని గట్టిగా అదిమి 'చాలు దీపా యింకేం చెప్పద్దు' అన్నాడు మైమ ఁచి-"కిరణ్-నన్నేంచేశావు-ఏం మంత్రంవేశావు - నీలో ఏదోవుంః నన్ను నేను మరచిపోయాను' దీప తనలో తను అనుకున్నట్టు గ ఁిగింది-కిరణ్ చిలిపిగా నవ్వి ఆమె చెంపలు నిమిరాడు- "ఐ లవ్ ఁయూ డార్లింగ్....ఐ లవ్ యూ విత్ ఆల్‌మై హార్ట్—" అన్నాడు రహస్యంగా చెవిలో—'ఐయామ్ యువర్స్ డార్లింగ్' అంది దీప బొంగురు గొంతుతో.

* * *


తరువాత మూడునెలలు ఎలాగడిచాయో వాళ్ళకే తెలియదు. పబ్లిక్‌గార్డెను, జుబిలీపార్కు, గండిపేట, సినిమాలు, హోటళ్ళు.... అన్నీ అయిపోగానే-ఒక రెండు నెలలు ఇద్దరూ శలవుపెట్టి సౌత్ అంతా తిరిగారు-మైసూరు బృందావన్‌లో మైమరిచారు ఒకరి వడిలో ఒకరు—బెంగుళూరు లాల్‌బాగ్‌లో పువ్వులమధ్య పరవశించారు— కన్యాకుమారి వివేకానంద రాక్‌మీద ఒకరివడిలో ఒకరు తన్మయత్వం పొందారు—కొవ్వాలం బీచ్‌లో మెత్తని యిసుకమీద చేతులు కలిపి షికార్లుచేశారు-మహాబలిపురం శిధిలాలమధ్య నడయాడారు-మెరినాలో వెన్నెల విహారంచేశారు—ఊటి చలిలో వెచ్చదనం పొందారు.... యిద్దరూ బయటి ప్రపంచం మరిచిపోయారు-'దీపా'-'కిరణ్' ఒకరి పిలుపులో ఒకరు వుద్వేగం పొందేవారు-'ఐ లవ్ యూ డియర్—' అని ఒకరంటే-'ఐ నీడ్ యూ డార్లింగ్' అని ఒకరు-'ఇది ఏనాటి ప్రేమానుబంధమో—' 'నన్ను మరిచిపోవుగదూ డార్లింగ్'—'నన్ను దగా చెయ్యవు గాదూ—' ఇద్దరూ ఏం మాట్లాడుతున్నారో తెలియకుండా పిచ్చిమాటలు అలా గంటలకొద్ది చెప్పుకునేవారు-ఏం మాట్లాడకుండా మౌనంగా ఒకరి కౌగిలిలో ఒకరు వదిగిపోయేవారు—చేతులు కలిపి అలా గమ్యంలేకుండా వెన్నెల రాత్రులు సముద్రం వద్దున తిరిగేవారు—ఒకరి బుజంమీద ఒకరు తల ఆన్చి ఒకరినడుం ఒకరు పట్టుకుని రాత్రి నిద్రపోకుండా నడిచేవారు-వెన్నెలలో ధగధగ మెరిసే కెరటాలని చూస్తూ-సముద్ర ఘోషలింటూ గంటల తరబడి కూర్చునే




వారు-పిచ్చిగా ఒకరినొకరు హత్తుక ునేవారు—ఆప్యాయంగా ఒకరి
జుత్తు ఒకరు నిమిరేవారు—పెదాల కలిపి మైమరిచిపోయేవారు—
ఏం తింటున్నదీ తెలియకుండా ఒక నోటికి ఒకరు తినిపించుకునే
వారు-నిద్రపోదామని ఒకరిచేతుల్లో ఒ కరు వదిగి నిద్రరాక పక్కమీద
దొర్లేవారు-వాళ్ళు ప్రేమముందు నీతి నియమాలు, కట్టుబాట్లు అనేవి
వున్నట్లు మరిచిపోయారు—'నీకు న్ను అర్పించుకున్నాను నాకీ
లోకం అంటే భయంలేదు కిరణ్' ంది దీప-'పెళ్ళి లోకంకోసం-
మనకి పెళ్ళి ఆరోజు సినిమాలోనే య్యింది దీపా, ఇది మన హని
మూన్' కావాలంటే యిట్నించి వె ళ్ళక చేసుకుందాం. అన్నాడు
కిరణ్-'ఐ డోంట్ కేర్ లోకం, నీ ంటే చాలు నాకు' అంది దీప-
'వన్నేంచేశావు దీపా యిలా నీ దా డ్ని చేసుకున్నావు' అనేవాడు
కిరణ్-'ఆమాట వన్నడుగుతావా' అ ది దీప—రెండు నెలలు రెండు
నిమిషాలమాదిరి గడిచాక తప్పనిసరి యీ లోకంలోకి వచ్చారు—
హైదరాబాదు తిరిగివచ్చి డ్యూటీలో జాయిన్ అయ్యారు.

* * *

రెండునెలల తర్వాత చిత్రం దీపలో మార్పు కనిపెట్టాడు
కిరణ్-ఆమెలో ఇదివరకటి వుత్సాహం లోపించినట్లుగా డల్‌గా
వుంటడం కనిపెట్టాడు కిరణ్—కి ణ్‌తో మాట్లాడుతున్నా, ఆఫీసు
పనిచేస్తున్నా ఏదో నిర్లిప్తత,నిస్తబ్ధ -'ఏమిటి దీపా అలా వున్నావు'
ఆరాటపడేవాడు కిరణ్-'ఎలా వున్నా ను ఏంలేదే'—అంది దీప—ఆ
తరువాత నాల్గురోజులకే దీప జబ్బు డింది-కోలుకోడానికి పదిహేను
యిరవై రోజులు పట్టింది-'చూశావా ఏంలేదన్నావు ఆరోగ్యం సరిగా
లేదు అందుకే డల్‌గా వున్నావు-' న్నాడు కిరణ్ ఆత్రుతగా ఆమె
యింటికి చూడటానికి వెళ్ళి-దీప న ంది—ప్రతీరోజు సాయంత్రం
దీప దగ్గిర కూర్చుని వెళ్ళేవాడు కిర ణ్-పాలిపోయిన బుగ్గలు, రక్తం
లేనట్టు జీవంలేని కళ్ళతో చిక్కిపో న దీపనిచూసి—'ఎంత చిక్కి
పోయావు డార్లింగ్-నీ బుగ్గల్లో గు ంటలన్నీ ఏవి?' అన్నాడు కిరణ్
బాధగా-దీప అంతుపట్టని జ్వరం ంత్రోలు చెయ్యడానికి డాక్టర్‌కి
యిరవై రోజులు పట్టింది—కిరణ్ ఆరాటానికి అంతులేదు—'నేనేం
చెయ్యను దీపా నీకోసం' అనేవా దీనంగా. దీప చెయ్యి నిము
రుతూ—'పిచ్చిగా బాధపడడం మ నేయి ఎందుకలా కొంప మునిగి
నట్టు మొహం పెట్టావు' అనేది దీ నీర్సంగా నవ్వి—
దీప కాస్త కోలుకోగానే రణ్ చెల్లెలి పెళ్ళికి పదిరోజులు
శలవుతీసుకుని వెళ్ళివచ్చాడు-వచ్చే సరికి—దీప వుద్యోగానికి రిజైన్
యిచ్చిందన్న వార్తవిని నీరు కారి పోయాడు—దీప యింటికి పరి
గెత్తాడు - 'ఏమిటి దీపా యిది?' అన్నాడు ఆరాటంగా—
'నాన్నగారు యింక వుద్యోగం చేయద్దన్నారు—ఏదో సరదాకి
చేరానుగాని నాకు వుద్యోగం ఎంద ుకు-నాకూ యింటరెస్ట్‌పోయింది-'
అంది దీప నిర్లిప్తంగా.
'మరి....మరి....మనం.... రోజూ ఎలా కల్సుకోడం....పెళ్ళి
మాట చెప్తామా మీవాళ్ళకి-' ఆరా టంగా అడిగాడు-
దీప వెంటనే జవాబివ్వకుం డా తలదించుకుంది....
'ఏందీపా, నన్ను అడగమ ంటావా మీ నాన్నగారిని?'
'వద్దు-నీలుచూసి నేనే చెప్తా లే-' అంది దీప ఏదో ఆలోచిస్తూ-
దీప ముభావత చూసి కిర ణ్ చిన్నబోయాడు-ఏదో మాట్లాడు



తుంది గాని దీప పరధ్యానంగా నిర్లిప్తంగా వుందని గుర్తించిన కిరణ్‌కి కొంచెం కోపం వచ్చింది-

'దీపా-నీవు మారిపోయావు-' అన్నాడు నిష్ఠూరంగా—

'లేదే-ఏం మారాను' అంది దీప నవ్వి—

ఆ నవ్వు పేలవంగా వుంది-కిరణ్‌కి కోపంవచ్చి లేచి వెళ్ళిపోయాడు—

ఆఫీసునించి రోజూ ఫోనుచేసేవాడు కిరణ్—సాయంత్రం దీప యింటికి వెళ్ళేవాడు-'రోజూ రాకు కిరణ్, నాన్నగారు వాళ్ళు ఏమన్నా అనుకుంటారు-' అంది దీప ఓరోజు—

'అనుకోనీ, అనుకుంటే చెప్పు పెళ్ళి చేసుకుంటాం అని' నిర్లక్ష్యంగా అన్నాడు కిరణ్—

దీప జవాబివ్వకుండా తలదించుకుంది. ఆమె మాటల్లో క్రమ క్రమంగా కనిపిస్తున్న నిర్లిప్తత ధోరణి, నిరుత్సాహమైన ఖరి ఎందుకో ఎంత ఆలోచించినా కిరణ్‌కి తట్టలేదు. అడిగితే ఏంలేదే అనేది—ఎందుకోగాని తనమీద యిదివరకటి యింటరెస్ట్—అభిమానం క్రమ క్రమంగా తగ్గిపోతున్నట్టు నెలరోజులకే గుర్తించాడు-పెళ్ళి ప్రసక్తి ఎత్తితే అడుగుతాననేది-సినిమాకిపోదాం అంటే ఏదోవంక చెప్పేది-షికారుకి రా అంటే ఏమిటో నీర్సం అనేది-ఒకోసారి డాడీ తిడ్తారు అనేది-దగ్గిరకి తీసుకోపోతే వద్దు అమ్మవాళ్ళుచూస్తే అంటూ తప్పించుకునేది—దీప ధోరణి అర్థంకాకుండా తయారయింది—ఆమె ఏదో దాస్తూందని, ఎందుకీ మధనపడ్తోందని గుర్తించాడు కాని ఆదేమిటో తెల్సుకోలేకపోయాడు—ఆమెలో చిలిపితనం స్థానే గంభీరత చోటు చేసుకుంది-నవ్వే అపురూపమయింది—ఎప్పుడో ఏదో పరధ్యానంగా ఆలోచిస్తూంటుంది-ఆమె కళ్ళల్లో జీవంలేనట్టు-చెక్కిళ్ళు పాలిపోయి నీర్సంగా కన్పించింది—కిరణ్ ఆదుర్దాకి ఆరాటానికి అంతులేదు—ఏం అడిగినా ఏంలేదనే దీప ధోరణికి కోపం ముంచుకు వచ్చింది—

"అసలు నీ వుద్దేశం ఏమిటి—ఎందుకిలా మారిపోయావు—దీపా ఆ ప్రేమ అంతా ఏమయింది ఇంత నిర్లిప్తంగా మారి

పోయావు-అయిపోయిందా ఏమిటి ఆ చాన్స ం-" అన్నాడు కోపంగా ఓ రోజు.

దీప కళ్ళెత్తి అతనివంక చూపి ఏవెలా అనుకున్నావరే' అంది.

ఆ జవాబుకి నిర్ఘాంతపోయాడు కిర —'దీపా....'అన్నాడు. 'ప్లీజ్ కిరణ్ నా మనసు బాగులేదు దయచేసి నన్నేమిఅడక్కు-'అంది కిరణ్ ఆ ధోరణికి హర్ట్ అయ్యాడు-కోపం చ్చి వెళ్ళిపోయాడు-తరువాత నాల్గురోజులు అతి ప్రయత్నంమీద పకి దూరంగా వుండగలిగాడు—ఐదోరోజు ఫోనుచేశాడు ఆగలేక -దీప యింట్లో లేదు—మరో రోజు వూర్లో లేదన్నారు—కాని ఆ సాయంత్రం దీప ఎవరో యువకునితో కారులో వెడుతూండడంచు ం నిర్ఘాంతపోయాడు—అనుమానం తీరక మర్నాడు ఫోను చేస్తే ఊర్లో లేదన్నారు—ఆ సాయంత్రం ఒక సినిమాలో అదే యువకు తో దీప కన్పించింది—కిరణ్ అభిమానం దెబ్బతింది. యీ విషయ ఏమిటో తేల్చుకోవాలని దీప యింటికి వెళ్ళాడు మర్నాడు—'స కిరణ్ కాస్త బిజీగా వున్నాను. బయటికి వెడుతున్నాను—ఏం నుకోకు'—అంది దీప నిర్లక్ష్యంగా.

'ఎవరితో-కొత్త బాయ్‌ఫ్రెండ్‌తో ' కసిగా అన్నాడు—దీప ఎలా తెలుసునన్నట్టు ఆశ్చర్యంగా చ ంది — 'ఊర్లో లేనని చెప్పించి ఎవరినో వెంటవేసుకు తిరగడం ను చూడలేదనుకోకు—ఎందుకింత అబద్ధం చెప్పాలి—నీకు నా ఆ సరం లేకపోతే-నామీద ప్రేమ లేకపోతే ఆ మాట చెప్పచ్చుగా-ఏ నాల్గు నెలలకే మొహం మొత్తి యింకోడ్ని వెతుక్కున్నావా - ఛీ....ఛీ....నీవిలాంటి చపల చిత్తవి అనుకోలేదు—' కోపం ఆవేశం అవధులు దాటగా తిరస్కారంగా అన్నాడు—దీప జవాబివ్వకుండా పెదాలు కొరుక్కుంది—

ఈలోగా దీప తండ్రి అక్కడికి రావడంతో యింక మాట్లాడే అవకాశం కల్గలేదు—తరువాత మూడు రోజులు ఫోనుచేసినా దీప దొరకలేదు. ఇంటికి వెడితే ఎక్కడికో వెళ్ళిందన్నారు.

వారం రోజుల తరువాత దీప వాళ్ళంతా వూరువెళ్ళారని ఎప్పుడొస్తారో ఎక్కడికి వెళ్ళారో తెలియదన్నారు నౌకర్లు—హతాశుడైపొయ్యాడు—దీప జ్ఞాపకాలతో మతిలేనివాడిలా అయ్యాడు—దీప ఉద్దేశం అర్ధంకాక పిచ్చివాడయ్యాడు—ఏం చెయ్యాలో అర్థం కాలేదతనికి — దీప రాకకోసం ఆరాటంగా ఎదురుచూడడం మినహా ఏం చెయ్యలేకపోయాడు—రోజూ ఫోను చెయ్యడం యింకా రాలేదని వింటూ నిరాశ నిస్పృహలతో ఆవేదనతో అలమటించిపోయాడు—

నెలా పదిహేను రోజుల తర్వాత దీపవాళ్ళు తిరిగి వచ్చారన్న వార్త వినగానే కిరణ్ పరిగెత్తాడు. కాని ఆమె తండ్రి వీధిలోనే దీప ఆరోగ్యం బాగులేదు యిప్పుడు ఎవర్ని చూడదు—అని చెప్పేసాడు. ఒకసారి చూసి వెడతాను అని ఆయన్ని అడిగేంత చనువులేక బాధగా వెనుదిరిగాడు కిరణ్—అతి ప్రయత్నంమీద నాలుగోరోజు ఫోనులో దీపతో మాట్లాడాడు—

'ఆ....వూర్లో లేను యీ మధ్య—ఎలా వున్నావు—ఆ....ఇన్నాళ్ళు తిరిగాను. అలసటలో జ్వరం వచ్చింది యిప్పుడు బాగానే వున్నాను—ఎలా వుంది ఆఫీసుపని—' అంటూంటే ముట్టనట్టు పొడి


చెట్టు ఒకటే - శాఖలు రెండు

ఉమ్మిడి రామయ్య చెట్టి గురుస్వామి చెట్టి అండ్ కో
23/25, ఎన్. ఎస్. సి. బోస్ రోడ్,
మద్రాసు - 600 001.
ఫోన్స్: 31902 & 31758

ఉమ్మిడి సారధి జ్యూయలర్స్
40, పాండీ బజార్,
మాంబళం,
మద్రాసు - 600 017.
ఫోన్స్: 442500

నాణ్యమైన వజ్రాలకు
కళాత్మకమైన బంగారు నగలకూ
అందమైన వెండి పరికరాలకూ

నిలయమైన చోట్లు

మాటలు మాట్లాడుతున్న దీప ధోరణికి రణ్ ఉద్రేకం ముంచుకు వచ్చింది.

'దీపా నీతో ఓ గంట మాట్లాడాలి ఆ అవకాశం నాకిస్తావా- యింకా యింకా యిలా నన్నో వెధః చేసి ఆటలాడుకోవాలని మాత్రం అనుకోకు—ఏదో ఒకటి తేల సుంటాను—రేపు తాజ్‌కి ఓసారి రాగలవా?' అన్నాడు ఉద్రేకంగా.

అట్నుంచి జవాబులేదు—ఫోను పెట్టేసిన చప్పుడు విన్పించింది. ఎన్నిసార్లు రింగ్ చేసినా రెస్పాన్స్ లేదు.

దీప ధోరణికి అదోరకం విర క్తి పడిపోయాడు కిరణ్— తనని వదుల్చుకోడానికి దీప యీ ధోరణ అవలంబించిందని అర్థం అవగానే అతని పురుష అహం దెబ్బతి ది — ఆమెకి అక్కర లేనపుడు తనకీ ఆమె అవసరం లేదని బి కంగా అనుకున్నాడు—

తర్వాత వారం రోజులకి దీప క్‌కి రమ్మని ఆహ్వానించ గానే ఆనందంగా ఆశగా వెళ్ళిన కిరణ్ దీప శుభలేఖ చేతిలో పెట్ట గానే హతాశుడై పోయాడు—

"దీపా....దీపా—ఎందుకిలా న న్ను దగా చేశావు—ఎందు కింత మోసం చేశావు—....నాతో ఎంద లా ఆటలాడావు-దీపా.... విన్నెలా మరిచిపోను....ఎలా సహించన ' అతని వ్యథకి ఆరాటానికి అంతులేదు—పిచ్చివాడిలా అయిపోయా కిరణ్.

దీపకూడా బాధపడ్తూనే వుంది. —ఆమెకూడా అశాంతితో ఆవేదనతో అలమటిస్తూందనడానికి సాక్ష ంగా ఆమె కళ్ళకింద నల్లటి వలయాలు—లోతుకుపోయిన చెంపలే ి స్తున్నాయి—మరయితే ఏ బలవత్తర కారణంవల్ల దీప యీ ని యానికి వచ్చింది—ఆమె కళ్ళల్లో తనమీద ప్రేమ యింకా కనిపి ్తంది — ఆమె కంటినీరే దానికి గుర్తు—

దీపా ఏం జరిగిందో చెప్పకుండ ఎందుకింత కఠిన నిర్ణయం తీసుకున్నావు—ఏ సంగతి తెలియక అ ు పడే ఆరాటానికి ఆవేద నకి అంతు అంటూ లేకుండా పోయింది. —

* * *

పదిహేను రోజులు పదిహేను ంవత్సరాల మాదిరి అతి భారంగా గడిచాయి—

ఈరోజు దీప పెళ్ళి—దీప పెళ్ళి దీప పెళ్ళికి వెళ్ళాలా— వెళ్ళి దీప తనవించి శాశ్వతంగా దూర ుయిపోవడం చూడగలడా? వెళ్ళి చూస్తే యీ నిజాన్ని నమ్మగలడే ఆలోచించి, మధనపడి ఆఖరికి ఆగలేక పెళ్ళికి బయలుదేరాడు—

ఇంటిముందు పందిరిలేదు—బాజ ు భజంత్రీలు లేవు—తోర ణాలు లేవు—ఏ హడావుడీ లేదు. నిశ ్ధంగా వున్న యింటినిచూసి ఆశ్చర్యపోయాడు — జేబులోంచి శ ులేఖ తీసి అనుమానంగా చూశాడు. పెళ్ళి యిక్కడకాదు తిరుప లో — తన పరాకుకి తిట్టు కున్నాడు కిరణ్ బాధగా....రెండు నెల ునా దీప యింట్లో ఎవరూ తిరిగి రాలేదు—కారణం తెలియక అశా ితిగా గడపసాగాడు—

* * *

రెండు నెలల తరువాత—ఆఫీ కెళ్ళేసరికి గంద్రగోళంగా అరడజను మంది ఒక్కసారిగా "దీప ి ్చిపోయింది—తెలుసా—" అన్నారు.

ఆ మాట అర్థం అవడానికి రెండు నిమిషాలు పట్టింది కిరణ్‌కి. ఎలా....ఏమయింది, ఎప్పుడు—ఎన్నో అడగాలనుకున్న అతనినోట మాట పెగలలేదు. అతని అవస్థ గుర్తించి అడక్కుం డానే తలొకళ్ళూ తలో సంగతి చెప్పారు. 'దీపకి బ్లడ్ కాన్సర్ తెలుసా'—'నాలుగైదు నెలల క్రితమే యింక మహా అయితే ఆర్నెల్లు అని తేల్చి చెప్పేశారట డాక్టర్లు' — 'అందుకే ఉద్యోగం రిజైన్ చేసింది'—అందుకే పాపం అలా విచారంగా, డల్‌గా వుండేది'— 'వెల్లూరు తీసుకెళ్లారు. ఫారిన్‌నించి ఒక్కొక్క యింజక్షను రెండు వేలు పెట్టి తెప్పించారు' — 'ఏం చేసినా లాభం లేకపోయింది'— 'రెండు నెలలుగా వెల్లూరు ఆస్పత్రిలో వుండి, నాలుగు రోజులక్రితం పోయింది' — వాళ్ళ ఫాదరు వాళ్లు యీ రోజు తిరిగి వచ్చారు'— 'పాపం పట్టుమని పాతికేళ్లు లేకుండా నూరేళ్ళు నిండిపోయాయి'— 'ఎంత డబ్బుండి ఏం ప్రయోజనం బతికించగలిగారా'—'పాడు కాన్సర్ అది వచ్చినవాళ్ళు బతకడమా' — 'అందులో బ్లడ్ కాన్సర్ నిమిషాలమీద మనిషిని పీల్చేస్తుంది'—'రక్తం నీరయిపోతుందిట'- కొత్తరక్తం ఎన్నిసార్లో ఎక్కించారుట—ప్చ్ పాపం....' అందరి మాటలు అతని చెవిలో దూరుతున్నాయి.

బాహ్యస్మృతి కోల్పోయినట్లు అలా కూర్చున్నాడు.

"కిరణ్ దీప నీ దగ్గర యీ సంగతి చెప్పద్దందిట ఎవరితో— ఇంట్లో ఎవరినీ చెప్పనివ్వలేదు—నీకుతెలిస్తే పిచ్చివాడయిపోతాడు అందిట....నిన్ను తప్పించుకు తిరుగుతూ-నిన్ను మరిచిపోయినట్లు, నీమీద ప్రేమ పోయినట్టు నటిస్తే నీవు తనని ద్వేషిస్తావని ఏహ్యంతో మరిచిపోతావని నిన్ను దూరం చేసింది. ఇంకెవరినో పెళ్ళిచేసుకుంటు న్నట్టు శుభలేఖ అచ్చువేయించి యిచ్చింది-వాళ్ళ నాన్నగారు ఒకటే చెప్పి ఏడవడం. కిరణ్—కిరణ్ అంటూనే కలవరించేదట — ఒక్క సారి పిలుస్తానమ్మా అంటే 'వద్దు డాడీ — చూస్తే పిచ్చివాడయి పోతాడు. భరించలేడు. నే నెలాగో దురదృష్టవంతురాలిని—అతన్నైనా సుఖపడనీయండి — నన్ను మరిచి జీవితంతో రాజీపడిపోతాడు'— అందిట....

కిరణ్ కళ్ళు నీటితో నిండిపోయి చుట్టూ మనుష్యులు కన్పిం చడం మానేశారు—యింకేమీ అతనికి విన్పించలేదు.

యిల్లెలా చేరాడో....టేబిల్‌మీద దీప ఫొటోముందు కూల బడి కన్నీటితో ఆమె ఫొటో అభిషేకించాడు—పూలుతెచ్చి పూజ చేశాడు—ఫొటో చుట్టూ కొవ్వొత్తులు వెలిగించాడు—"దీపా....నీ యీ ప్రేమకి నే నర్హుడిని దీపా....నిన్నర్థం చేసుకోలేక నిన్ను దూషించిన యీ మూర్ఖుడిని క్షమించగలవా....దీపా....నీయీ ప్రేమ, యీ ఆరాధనకి తగను నేను. దీపా నా బతుకు చీకటిచేసి వెళ్ళి పోయావు. దీపం లేనిదే కిరణానికితావేది దీపా — నీకు లేని సుఖం నాకు వద్దు దీపా—దీపా ఈ దీపాల సాక్షిగా నేను నీవాడ్ని — నీకు తప్ప మరొకరికి చోటు లేదు నాలో....దీపా....దీపా...."

దీప కిరణాల మధ్య....ఫొటోలోంచి దీప కళ్ళు తళతళ మెరిశాయి—

